వాయిస్ ఆఫ్ ప్రజలు
TGTEL/25/A2649
# వాయిస్ టుడే
VOICE OF PRAJALU
దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
సోమవారం, ఫిబ్రవరి 9, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

### తిరుమల భక్తులకు శుభవార్త..
## మరింత సులభంగా లడ్డూ ప్రసాదం

తిరుమల శ్రీవారి భక్తులకు లడ్డూ ప్రసాదాన్ని మరింత సులభంగా, వేగంగా అందించేందుకు టీటీడీ మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. లడ్డూ కౌంటర్ల వద్ద భక్తుల రద్దీని తగ్గించేందుకు, నేరుగా కౌంటర్లలోనే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా చెల్లింపులు జరిపే విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. దీనివల్ల భక్తులు నగదు కోసం, చిల్లర కోసం ఇబ్బంది పడకుండా, క్యూలైన్లలో ఎక్కువ సేపు నిలబడకుండా లడ్డూలను పొందవచ్చని టీటీడీ భావిస్తోంది. ప్రస్తుతం స్వామివారి దర్శనానంతరం భక్తులు లడ్డూల కోసం ప్రత్యేక కౌంటర్ల వద్ద బారులు తీరుతున్నారు. ఈ రద్దీని తగ్గించేందుకు టీటీడీ ఇటీవల కియోస్క్ మెషిన్లను ఏర్పాటు చేసింది. ఈ మెషిన్ల వద్ద యూపీఐ ద్వారా డబ్బులు చెల్లించి, వచ్చే స్లిప్పును కౌంటర్‌లో చూపిస్తే లడ్డూలు ఇస్తున్నారు.

# జిల్లాలను రద్దుచేయం : సీఎం రేవంత్

**జిల్లాల పునర్విభజనపై అపోహలు వద్దు.. అవసరమైతే అసెంబ్లీలో చర్చ తర్వాతే నిర్ణయం**

**బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి**

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేసే వరకూ కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావే**




వరంగల్: రాష్ట్రంలో జిల్లాలను రద్దు చేయడం లేదని, అలాగే కొత్త జిల్లాల ఏర్పాటు చేసే ఆలోచన కూడా లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. జిల్లాల పునర్విభజనపై కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ భవిష్యత్తులో జిల్లాల పునర్విభజన అవసరం వస్తే, తప్పనిసరిగా అసెంబ్లీలో చర్చించి, ప్రతిపక్ష పార్టీల అభిప్రాయాలను కూడా తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జిల్లాల మార్పులపై ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకావద్దని ఆయన సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూరులో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలనప్రగతిబాట కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భూపాలపల్లి జిల్లా ఎటూ పోదని, జిల్లాల మార్పులపై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలకు భరోసా ఇచ్చారు.

**ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం**

ముందుగా హెలికాప్టర్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖలతో కలిసి రేగొండ మండలం కొడవటంచ గ్రామానికి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. అక్కడ రూ.63 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ పునరుద్ధరణ పనులు, గెస్ట్‌హౌస్ నిర్మాణాన్ని మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రారంభించారు.

**కుట్రలు, కుతంత్రాలకు తావులేదు**

చెల్పూరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం కొందరు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు, కుతంత్రాలతో ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న వారిని గుర్తించాలని సూచించారు. ఈ అంశంపై పారదర్శకంగా వ్యవహరిస్తామని, ప్రజల అభిప్రాయాలకే ప్రాధాన్యం ఇస్తామని పునరుద్ఘాటించారు.

**ఆ ముగ్గురి అరెస్ట్‌కు కిషన్‌రెడ్డే అడ్డు**

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను అరెస్ట్ చేయకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని సీఎం ఆరోపించారు. కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా

(మిగతా 2వ పేజీలో)




# కాంగ్రెస్‌ది భస్మాసుర హస్తం: కేటీఆర్

**రెండేళ్ల పాలనలో ఆరు గ్యారంటీలు ఆవిరే**

**రైతుబంధు, యూరియా కోసం రైతుల అవస్థలు**

**అవినీతిఅరాచక పాలనకు ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటన నిదర్శనం**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలి**

నర్సంపేట : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు (కేటీఆర్) తీవ్రంగా విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలన భస్మాసుర హస్తంలా మారిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట, హనుమకొండ జిల్లా నయీంనగర్, వికారాబాద్ జిల్లా తాండూరులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. హనుమకొండ జిల్లా బాలసముద్రంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**ఆరు గ్యారంటీలు ఎక్కడ?**

ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. రెండేళ్లు గడిచినా వాటి అమలులో పూర్తిగా విఫలమైందని కేటీఆర్ అన్నారు. రైతుబంధు డబ్బులు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియా కోసం పొలాల్లో తిరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణలో సర్పంచ్‌లకు కొత్త అధికారాలు

- అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత సర్పంచ్‌లకు
- అక్రమాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం
- సర్పంచ్ చైర్మన్‌గా 11 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- పౌష్టికాహార నాణ్యత, పంపిణీని తనిఖీ చేయనున్న ఈ కమిటీ
- పిల్లలు, గర్భిణులకు పోషకాలు అందేలా చూడటమే లక్ష్యం

## సిద్దిపేటలో పెద్దపులి బీభత్సం.. ఒక్కరోజే 6 పశువుల హతం!



- సిద్దిపేట జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం
- కోహెడ, నంగునూరు మండలాల్లో వరుస దాడులు
- డ్రోన్లు, ప్రత్యేక బృందాలతో గాలిస్తున్న అటవీ అధికారులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ

### రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి..
## ఏప్రిల్‌లో కవిత కొత్త పార్టీ ప్రకటన!



- పార్టీ గుర్తింపు కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు
- ఏప్రిల్‌లో పార్టీని అధికారికంగా ప్రకటించనున్న కవిత
- సామాజిక తెలంగాణే లక్ష్యమంటూ ప్రకటన
- త్వరలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీకి అవకాశం

# ఉగ్రవాదంపై రాజీ లేదు.. ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు: ప్రధాని మోదీ

**రక్షణ, నిఘా, సముద్ర భద్రతలో సహకారం బలోపేతం**

**ఏఐ, డిజిటల్ టెక్నాలజీ, సెమీకండక్టర్లలో భాగస్వామ్యం విస్తరణ**

**మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ద్వైపాక్షిక భేటీ**



కౌలాలంపూర్, ఫిబ్రవరి 8: ఉగ్రవాదం విషయంలో భారత్ వైఖరి స్పష్టమైందని, ఇందులో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని, రాజీపడే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. శాంతి కోసం జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ నిరంతరం మద్దతు ఇస్తుందని తెలిపారు. మలేషియా పర్యటనలో భాగంగా ఆదివారం ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో భేటీ అయిన అనంతరం మోదీ మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాద నిరోధం, నిఘా సమాచార మార్పిడి, సముద్ర భద్రత వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తామని మోదీ వెల్లడించారు. రక్షణ రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విస్తరిస్తామని తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రత అంశాలపై ఇరు దేశాలు సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

**భవిష్యత్ రంగాల్లో భాగస్వామ్యం**

భవిష్యత్ సాంకేతిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ టెక్నాలజీలు,

(మిగతా 2వ పేజీలో)



### కమ్యూనిజం సిద్ధాంతం ఉన్న చోట
# అభివృద్ధి నిల్
### హోం మంత్రి అమిత్ షా

రాయ్‌పూర్: కమ్యూనిస్ట్ సిద్ధాంతంపై హోం మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సిద్ధాంతం వినాశకరమైందంటూ మండిపడ్డారు. కమ్యూనిజం ఉన్న చోట అభివృద్ధి మచ్చుకైనా కనిపించదన్నారు. అందుకే, ఆ భావజాలం నుంచి సాధ్యమైనంత

(మిగతా 2వ పేజీలో)

### రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే
# రూ.25 వేల బహుమతి

**తెలంగాణలో 'రహ వీర్' పథకం అమలుకు నిర్ణయం**

**'గోల్డెన్ అవర్'లో ప్రాణాలు కాపాడే వారిని ప్రోత్సహించడమే లక్ష్యం**

**పోలీసు కేసుల భయంతో సాయానికి వెనుకడుగు వేస్తున్న ప్రజలు**

**కేంద్ర ప్రభుత్వ పథకాన్ని అమలు చేయనున్న రాష్ట్ర రవాణా శాఖ**



తెలంగాణలో రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునే వారికి నగదు బహుమతి అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

(మిగతా 2వ పేజీలో)

# జిల్లాలను రద్దుచేయం : సీఎం రేవంత్

మారి కేసీఆర్‌ను కాపాడుతున్నారని విమర్శించారు. ఆ ముగ్గురిని అరెస్ట్ చేసే వరకు కిషన్‌రెడ్డిని కల్వకుంట్ల కిషన్‌రావుగానే పిలుస్తానని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వేల కోట్ల ఆస్తులను పేదలకు దానం చేసినా సీబీఐ, ఈడీ కేసుల పేరుతో వేధింపులకు గురిచేశారని గుర్తుచేశారు. అలాంటప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు పంపితే ఎవరు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను ఫెవికాల్ బంధంతో కిషన్‌రెడ్డి కంచె వేసి కాపాడుతున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు కేటీఆర్ సొంత కుమారుడైతే, కిషన్‌రెడ్డి దత్తపుత్రుడని విమర్శించారు.

### ఏప్రిల్ తర్వాత రెండో విడత 'ఇందిరమ్మ'

రాష్ట్రంలో ఏప్రిల్ తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. రూ.22,500 కోట్లతో మొత్తం 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టామని, వచ్చే బడ్జెట్‌లో రెండో విడత ఇళ్లకు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

### బొమ్మలు చూపించి ఓట్లు అడుగుతున్నారు

కేసీఆర్, మోదీ బొమ్మలు చూపించి ఓట్లు అడగడమే బీఆర్ఎస్, బీజేపీ పనిగా మారిందని సీఎం ఎద్దేవా చేశారు. గల్లీలో మోరీలు కేసీఆర్ వచ్చి శుభ్రం చేస్తాడా? అని ప్రశ్నించారు. పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే సంసారం నిలబడదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తేనే ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు.

### మున్సిపాలిటీలకు భారీ నిధులు

రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు రూ.17,442 కోట్లు మంజూరు చేశామని సీఎం వెల్లడించారు. 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు పర్యాటక ప్రాంతాలను రూ.34 వేల కోట్లతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

### సింగరేణిపై అపోహలు వద్దు

సింగరేణి వారసత్వ ఉద్యోగాలు, మెడికల్ బోర్డు రద్దు చేస్తారని జరుగుతున్న విష ప్రచారాన్ని




తిప్పికొట్టాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి

బీఆర్ఎస్‌ను ఇక నుంచి బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితిగా పిలుస్తానని సీఎం అన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా బ్లాక్‌మెయిల్ చేసి వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఖాతాలో ఉన్న రూ.1,500 కోట్లు ఎవరి సొమ్మని ప్రశ్నించారు.

### ఇందిరమ్మ చీరపై హామీ

బతుకమ్మ చీరలను భయపెట్టేలా కట్టారని విమర్శిస్తూ, ఇందిరమ్మ చీరను సారె రూపంలో మీ తమ్ముడు అందించాడని సీఎం పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇందిరమ్మ చీరను తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సభలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షతన ఎంపీ కడియం కావ్య, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు సిరిసిల్ల రాజయ్య, ఐత ప్రకాశ్‌రెడ్డి, జనక్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది భస్మాసుర హస్తం: కేటీఆర్



విమర్శించారు. ప్రజల సమస్యలపై స్పందించకుండా సీఎం రేవంత్‌రెడ్డి గల్లీలో రాజకీయాలు చేస్తూ ఢిల్లీకి మూటలు మోసేందుకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. పంటకాలం పూర్తయినా రైతుబంధు డబ్బులు పడకపోవడం కాంగ్రెస్ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రైతుల ఆవేదన వినే పరిస్థితిలో సీఎం లేరని, పరిపాలన పూర్తిగా దారి తప్పిందని విమర్శించారు.

### అవినీతిఅరాచక పాలన

తెలంగాణలో గత రెండేళ్లుగా అవినీతి, అరాచక పాలన కొనసాగుతోందని కేటీఆర్ మండిపడ్డారు. ఒక నేరగాడు ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్ర పరిస్థితి ఎలా ఉంటుందో చూపించేందుకు తాజా ఉదాహరణ నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదమేనని ఆరోపించారు. కీలక ఆధారాలు భద్రపరచాల్సిన ఫోరెన్సిక్ ల్యాబ్‌లోనే ఇలాంటి ఘటన జరగడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.

### కేంద్రం జోక్యం చేసుకోవాలి

ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. విశ్రాంత న్యాయమూర్తి, ఫోరెన్సిక్ నిపుణులతో ప్రత్యేక కమిటీని నియమించి, సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఈ ఘటన వెనుక కుట్ర ఉందా? ఆధారాలను నాశనం చేసే ప్రయత్నమా? అన్న అంశాలపై పూర్తి స్థాయి దర్యాప్తు అవసరమన్నారు.

### కాంగ్రెస్‌కు కర్రు కాల్చాలి

ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్‌కు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మరోసారి మోసపోవడమేనని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిందని గుర్తుచేశారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం సురక్షితంగా ఉంటుందని అన్నారు.

# సిద్దిపేటలో పెద్దపులి బీభత్సం.. ఒక్కరోజే 6 పశువుల హతం!

**సిద్దిపేట జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం**

**కోహెడ, నంగునూరు మండలాల్లో వరుస దాడులు**

**డ్రోన్లు, ప్రత్యేక బృందాలతో గాలిస్తున్న అటవీ అధికారులు**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ**

సిద్దిపేట జిల్లాలో పెద్దపులి సంచారం స్థానిక ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. ఆదివారం ఒక్కరోజే వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా ఆరు పశువులను చంపేయడంతో పలు గ్రామాలు వణికిపోతున్నాయి. దీంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు, పులిని పట్టుకునేందుకు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. కోహెడ మండలం ఆరెపల్లి సమీపంలోని చంద్రానాయక్ తండాలో మలోత్ రమేశ్ అనే రైతుకు చెందిన ఐదు పశువులపై పులి దాడి చేసి చంపేసింది. ఇదే తరహాలో నంగునూరు మండలం ఘనాపూర్‌లో బాల్ రెడ్డి అనే రైతుకు చెందిన లేగదూడను హతమార్చి, మరో పశువును గాయపరిచింది. శనివారం జనగామ జిల్లా నుంచి సిద్దిపేట జిల్లాలోని దూల్మిట్ట మండలంలోకి ప్రవేశించిన ఈ పులి, అక్కడి నుంచి నంగునూరు, కోహెడ మండలాల్లోకి ప్రవేశించినట్టు అధికారులు గుర్తించారు. ఈ పులి మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి ప్రవేశించి, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల మీదుగా వందల కిలోమీటర్లు ప్రయాణించి సిద్దిపేటకు చేరుకున్నట్లు అటవీ శాఖ అధికారులు భావిస్తున్నారు. తనకంటూ ఒక కొత్త ఆవాసాన్ని ఏర్పాటు చేసుకునే క్రమంలోనే ఇది పశువులపై దాడి చేస్తుండవచ్చని అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలాలకు చేరుకుని పులి పాదముద్రలను సేకరించారు. డ్రోన్లు, కెమెరా



ట్రాప్‌లతో పాటు మహారాష్ట్రలోని తడోబా, పుణె నుంచి వచ్చిన ప్రత్యేక రెస్క్యూ బృందాల సహాయంతో పులి కదలికలను నిశితంగా గమనిస్తున్నారు. ప్రజలు ఒంటరిగా బయటకు వెళ్లవద్దని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో కట్టివేయాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# యురేనియం శుద్ధి ఆపబోం: అమెరికాకు తేల్చి చెప్పిన ఇరాన్

**తమ విధానాలను నిర్దేశించే హక్కు ఎవరికీ లేదని తేల్చిచెప్పిన విదేశాంగ మంత్రి**

**అమెరికాతో చర్చలు జరుగుతున్నప్పటికీ అణు విధానంలో మార్పు ఉండబోదని వెల్లడి**

**ప్రాంతంలో అమెరికా సైనిక మోహరింపులకు భయపడబోమని వ్యాఖ్య**




అణు కార్యక్రమం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ మరోసారి స్పష్టం చేసింది. యురేనియం శుద్ధి చేసే తమ హక్కును ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకోబోమని, తమ విధానాలను నిర్దేశించే హక్కు ఏ దేశానికీ లేదని తేల్చి చెప్పింది. అమెరికాతో చర్చలు జరుగుతున్నప్పటికీ, తమపై ఒత్తిడి తెచ్చి లొంగదీసుకోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించింది. టెహ్రాన్‌లో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "మాపై యుద్ధం రుద్దినా సరే, యురేనియం శుద్ధిని ఎందుకు వదులుకోమంటే.. మా ప్రవర్తనను శాసించే హక్కు ఎవరికీ లేదు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. అమెరికాతో అణు ఒప్పందంపై ఒమన్‌లో పరోక్ష చర్చలు ఇటీవల తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో అబ్బాస్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికా ఉద్దేశాలపై తమకు తీవ్ర అనుమానాలు ఉన్నాయని అరఘ్చీ పేర్కొన్నారు. తమను భయపెట్టేందుకే ఈ ప్రాంతంలో యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమానవాహక నౌకను మోహరించారని, ఇలాంటి సైనిక చర్యలకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. అయితే, శాంతియుత ప్రయోజనాల కోసం యురేనియం శుద్ధి చేసే తమ హక్కును గుర్తిస్తేనే ఒప్పందం సాధ్యమవుతుందని తెలిపారు. క్షిపణి కార్యక్రమం వంటి ఇతర అంశాలపై చర్చించే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాలు ఒమన్ చర్చల ఫలితాలను సమీక్షిస్తున్నాయి. త్వరలోనే మరో విడత చర్చలు జరిగే అవకాశం ఉందని అబ్బాస్ అంచనా వేశారు. ఇదే అంశంపై చర్చించేందుకు అమెరికా అధ్యక్షుడు, ఇజ్రాయెల్ ప్రధాని ఫిబ్రవరి 11న సమావేశం కానున్నారు.

## రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి..

# ఏప్రిల్‌లో కవిత కొత్త పార్టీ ప్రకటన!

తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త అధ్యాయానికి తెరలేవనుంది. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి సంస్థ త్వరలోనే రాజకీయ పార్టీగా రూపాంతరం చెందనుంది. కొత్త పార్టీ ఏర్పాటు కోసం గత నెలలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దరఖాస్తు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అన్ని ప్రక్రియలు సజావుగా పూర్తయితే వచ్చే ఏప్రిల్ చివరి వారంలో లేదా మే మొదటి వారంలో పార్టీని లాంఛనంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన తర్వాత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత, సొంత రాజకీయ వేదిక ఏర్పాటుపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా 'జాగృతి జనంబాట' పేరుతో ప్రజల్లోకి వెళ్తూ క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుంటున్నారు. పార్టీ విధానాల రూపకల్పన కోసం వివిధ వర్గాల అభిప్రాయాలు సేకరించేందుకు 50 కమిటీలను ఏర్పాటు చేశారు. "సామాజిక తెలంగాణ" సాధనే లక్ష్యంగా తన పార్టీ పనిచేస్తుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని కవిత ఇప్పటికే స్పష్టం చేశారు. ఈసీఐ నుంచి పార్టీకి సకాలంలో గుర్తింపు లభిస్తే త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల బరిలోనూ నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. పార్టీ వ్యూహాల రూపకల్పనలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పాత్ర కూడా ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. తనకు సెంటిమెంట్ ఎక్కువని, పార్టీ ప్రకటనకు మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నానని కవిత ఇటీవల వ్యాఖ్యానించడం ఈ పరిణామాలకు బలం చేకూరుస్తోంది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# తెలంగాణలో సర్పంచ్‌లకు కొత్త అధికారాలు

తెలంగాణలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించింది. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచ్‌లే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగా గాడితప్పింది. చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఈ కమిటీకి సర్పంచ్ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్ఎం, స్కూల్ సైన్స్ టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ కమిటీ ప్రధాన విధి.

## ఉగ్రవాదంపై రాజీ లేదు..

# ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు: ప్రధాని మోదీ

ఆరోగ్య సంరక్షణ, జాతీయ భద్రత, సెమీకండక్టర్లు, వాణిజ్య రంగాల్లో భారత్‌మలేషియా భాగస్వామ్యాన్ని పెంపొందిస్తామని ప్రధాని ప్రకటించారు. ఈ రంగాల్లో పరస్పర సహకారం ఇరు దేశాల ఆర్థిక అభివృద్ధికి కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. మలేషియాతో భారత్‌కు అత్యంత ప్రత్యేకమైన, చారిత్రక అనుబంధం ఉందని మోదీ గుర్తుచేశారు. భారతీయ మూలాలున్న జనాభా పరంగా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశం మలేషియా అని పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల మధ్య గాఢమైన, ఆప్యాయతతో కూడిన సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. సంస్కృతి, భాష, సంప్రదాయాలు ఇరు దేశాలను మరింత దగ్గర చేశాయని చెప్పారు. తమిళ భాషపై ఉన్న ఉమ్మడి ప్రేమ ఇరు దేశాల ప్రజలను కలుపుతోందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. తమిళ భాష, సాహిత్యం, సంప్రదాయాల పట్ల మలేషియాలో ఉన్న ఆదరణ భారత్‌కు గర్వకారణమని తెలిపారు. ఈ సాంస్కృతిక బంధమే ద్వైపాక్షిక సంబంధాలకు మరింత బలాన్ని ఇస్తోందన్నారు. ద్వైపాక్షిక లావాదేవీల్లో సాధ్యమైనంత వరకు స్థానిక కరెన్సీలను వినియోగించాలన్న భారత్ నిర్ణయాన్ని మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం స్వాగతించారు. ఈ విధానం వాణిజ్యాన్ని మరింత సులభతరం చేస్తుందని అభిప్రాయపడ్డారు. మోదీ మలేషియా పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు కుదిరినట్లు అధికారులు వెల్లడించారు.

# కమ్యూనిజం సిద్ధాంతం ఉన్న చోట అభివృద్ధి నిల్

త్వరగా బయటపడాలని కోరారు. వామపక్ష తీవ్రవాదంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలో కమ్యూనిస్ట్ భావజాలం మనజాలదు. పశ్చిమబెంగాల్, త్రిపురల్లో కమ్యూనిస్టుల పాలన ముగిసింది. కేరళలో వారి ప్రభుత్వం చివరి ఊపిరి పీలుస్తోంది" అన్నారు. వామపక్ష తీవ్రవాదాన్ని శాంతి భద్రతల సమస్యగానో, అభివృద్ధి లోపంగానో చూడరాదని షా చెప్పారు. "ఇది సిద్ధాంతపరమైన సవాలు. వామపక్ష తీవ్రవాదం పెరగకమునుపు బస్తర్ ప్రాంతంలో శాంతి భద్రతలు పరిస్థితి యూపీ, బిహార్ కంటే మెరుగ్గా ఉండేవి. మరో పదేళ్లలో బస్తర్ దేశంలోనే అభివృద్ధి చెందిన ప్రాంతంగా మారనుంది" అన్నారు. "దేశంలో మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం 90 శాతం మేర తగ్గిపోయింది. మార్చి చివరికల్లా దేశంలో నక్సలిజాన్ని నిర్మూలిస్తాం" అని అమిత్ షా నొక్కి చెప్పారు. "ఛత్తీస్‌గఢ్‌లో వందల సంఖ్యలో నక్సలైట్లు హతమయ్యారు. వేలాది మంది లొంగిపోయారు. మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలి. లొంగిపోయిన వారిని ప్రభుత్వం రెడ్ కార్పెట్‌తో ఆహ్వానిస్తుంది" అన్నారు. ప్రభుత్వం ఒక్క తూటా కూడా కాల్చాలనుకోవడం లేదని స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే

# రూ.25 వేల బహుమతి

తీసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి రూ. 25,000 నగదు పురస్కారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రహ వీర్' పథకాన్ని రాష్ట్రంలో సమర్థంగా అమలు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ నిర్ణయించింది. ఈ మేరకు రవాణా శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అనేకమంది పోలీసు కేసుల భయంతో లేదా ఇతర కారణాలతో బాధితులకు సహాయం చేయడానికి ముందుకు రావడం లేదని, ఈ ధోరణిని మార్చడానికే ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. బాధితులను ఆదుకున్న వారికి నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం కూడా అందించి గౌరవిస్తామని స్పష్టం చేశారు. వైద్య నిపుణుల ప్రకారం ప్రమాదం జరిగిన మొదటి గంట సమయాన్ని 'గోల్డెన్ అవర్' అంటారు. ఈ సమయంలో క్షతగాత్రులకు సరైన వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే, చాలా సందర్భాల్లో బాధితులు సకాలంలో ఆసుపత్రికి చేరకపోవడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. ప్రజల్లోని భయాలను, అపోహలను తొలగించి, సామాజిక బాధ్యతను ప్రోత్సహించేందుకే కేంద్రం 'రహ వీర్' పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు తెలంగాణలో ఈ పథకం అమలులో లేదు. రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాద మరణాల నేపథ్యంలో ఇప్పుడు ఈ పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని తాజాగా రవాణా శాఖ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో ప్రమాద సమయాల్లో మానవతా దృక్పథంతో స్పందించేవారి సంఖ్య పెరుగుతుందని అధికారులు ఆశిస్తున్నారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో బాబా శ్యామ్ నిషాన్ రథ్ యాత్ర



హైదరాబాద్, ఫిబ్రవరి 08: బాబా శ్యామ్ (శ్రీ కృష్ణుడు) భక్తుల కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతూ ఫల్గుణి ఏకాదశి వేడుకలలో భాగంగా హైదరాబాద్ మహానగరంలో ఆదివారం జరిగిన "బాబా శ్యామ్ నిషాన్ (జండా) రథ్ యాత్ర" అపూర్వమైన స్థాయిలో నగరం అంతటా భక్తి వాతావరణాన్ని సృష్టించి మంత్రముగ్ధులను చేసింది. శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన "బాబా శ్యామ్ నిషాన్ (జండా) రథ్ యాత్ర" హైదరాబాద్, చార్మినార్, మహాదేవ్ మందిరం వద్ద రథంపై అత్యంత ప్రత్యేకమైన పుల అలంకరణతో ఉన్న బాబా శ్యామ్ కు హారతి ఇచ్చిన అనంతరం రథాన్ని లాగుతూ కుంకుమ, తెలుపు, ఎరుపు, పసుపు, నీలం, ఆకాశ నీలం, ఆకుపచ్చ మరియు గులాబీ రంగుల జండాలను చేతబూని వేలాదిమంది భక్తులతో అత్యంత చాలా పవిత్రమైనదిగా పరిగణించబడే "బాబా శ్యామ్ నిషాన్ (జండా) రథ్ యాత్ర" ప్రారంభమైంది. రథంతోపాటు ఆకర్షణీయమైన శకటాలతో, ఉర్రుతలూగించే ప్రపంచ ప్రసిద్ధ గాయకుడూ కన్నయ్య మిట్టల్ భక్తి పాటలతో ప్రారంభమై చార్మినార్ మహాదేవ్ మందిరం నుండి కాచిగూడ శ్రీ శ్యామ్ బాబా మందిరం వరకు సాగిన ఈ కాలినడక యాత్రకు వివిధ మార్గాల్లో పూల వర్షం కురిపిస్తూ భక్తులు నిషాన్ యాత్రకు ఘన స్వాగతం పలికారు. భక్తులు నిజమైన హృదయంతో శ్యామ్ బాబాను స్మరిస్తూ, జై శ్రీ శ్యామ్ అని నినాదాలు చేస్తూ, కీర్తనలు, శ్లోకాలు, నృత్యకారులు, భజనల స్వరాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ, రంగులు మరియు గులాల్ విసురుకుంటూ, మొత్తం వాతావరణాన్ని శ్యామ్ స్ఫూర్తితో నింపారు. బాబా శ్యామ్ పట్ల తమ అచంచలమైన భక్తిని, విశ్వాసాన్ని వ్యక్త పరుస్తూ వేలాదిమంది భక్తులు తమ నిషాన్ (జండా) లను కాచిగూడ శ్రీ శ్యామ్ మందిర్ లో సమర్పించారు. బాబా శ్యామ్ రథశోభ యాత్ర కమిటీ చైర్మన్ ఇంద్రకరణ్ అగర్వాల్, వైస్ చైర్మన్‌లు రామ్‌దేవ్ అగర్వాల్, పురుషోత్తం దాస్ గోయల్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించిన బాబా శ్యామ్ రథయాత్రలో భక్తుల వెల్లువ, భక్తికి ఒక అపురూప దృశ్యం అని, దుఃఖాలు మరియు బాధలు తొలగిపోతాయని, అచంచలమైన విశ్వాసంతో కాలినడకన నిషాన్ యాత్ర చేసే భక్తులపై బాబా శ్యామ్ ప్రత్యేక ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. రాజస్థాన్, ఖాటు ధామ్‌లో బాబా శ్యామ్ రథయాత్ర నిర్వహించినట్లు హైదరాబాద్ లో కూడా భక్తులు చారిత్రాత్మక ఘట్టంగా నిర్వహించారని అన్నారు. ఈ యాత్రలో కమిటీ సలహాదారు చంద్రకాంత్ డకోటియా. కన్వీనర్‌లు అమిత్ అగర్వాల్, రాంనిరంజన్ అగర్వాల్, సంతోష్ అగర్వాల్, నర్సింగ్ జైస్వాల్, జీవన్ భాటి, అభిషేక్ శర్మ, సుశీల్ అగర్వాల్ మరియు గోవింద్ పొద్దార్, శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి అధ్యక్షులు చంద్రకాంత్ డకోటియా, ఉపాధ్యక్షులు కృష్ణ కుమార్ బడేగావ్‌వాలే, కార్యదర్శి ఇంద్రకరణ్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులు రామ్‌దేవ్ అగర్వాల్, రాజ్‌కుమార్ విగ్, కోశాధికారి కపిల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవి జాతర మహోత్సవలు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవి జాతర సందర్భంగా, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్ శాఖ మరియు మున్సిపల్ శాఖలు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## జై రాశీ వ్యాయమశాలకు 20 లక్షలు కేటాయింపు : ఎమ్మెల్యే శ్రీ గణేష్

### కృతజ్ఞతలు తెలిపిన జంపన ప్రతాప్, బచ్చన్ రాజు

కంటోన్మెంట్: ఫిబ్రవరి 8 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ ఒకటవ వార్డు పెద్ద తోకట్ట లోని జై రాం వ్యాయమశాల భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ 20 లక్షల రూపాయలు కేటాయించారని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు వ్యాయమశాల సభ్యులతో పాటు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. ఆదివారం జైరామ్ వ్యాయామశాల నూతన భవనం నిర్మాణం కోసం పనులు చేపట్టే కాంట్రాక్టర్ జంపన ప్రతాప్. వ్యాయామశాల సభ్యుల ఆధ్వర్యంలో కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ తన రాజకీయ జీవితం ఈ వ్యాయామశాల నుండే ప్రారంభం అయిందని వ్యాయామశాల కు శాశ్విత భవనం నిర్మించాలనేది తన కళ నెరవేరుతొందని అన్నారు. తన సమక్షంలో గత ఎన్నికల్లో శ్రీ గణేష్ భవనం నిర్మించేందుకు హామీచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామశాల. అధ్యక్షులు బచ్చన్ రాజు యాదవ్, పోత రాజు సాయి, గిరి గౌడ్, దామోదర్ గౌడ్ , ప్రదీప్ రెడ్డి, గౌతమ్, తేజ, పప్పు,వర ప్రసాద్,సందీప్ ,సాయిబాబా యాదవ్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి, సంప్రదాయాలు, సంస్కృతి మనకు ఆత్మగౌరవాన్ని ఇస్తాయి

### – బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8(వాయిస్ టుడే): సురారం ప్రాంతంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ కట్టమైసమ్మ తల్లి జాతరలో బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించి, నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థించారు. జాతర నిర్వహణ ఏర్పాట్లపై నిర్వాహకులను అభినందిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మన సంప్రదాయాలు, సంస్కృతి మనకు ఆత్మగౌరవాన్ని ఇస్తాయి. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, వారాల వినోద్, యాది రెడ్డి, కె.శ్రీనివాస్ రెడ్డి, రాఘవ్ రెడ్డి, బాబు గౌడ్, సాయి గౌడ్, రాజ్ కుమార్, జానకి రామ్, కోలా శ్రీకాంత్, అజయ్, సంపత్, దినేష్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు బౌరంపేట్ శ్రీనివాస్ రెడ్డి, కుంట సిద్ధి రాములు, సమ్మయ్య నేత, గుబ్బాల లక్ష్మినారాయణ, సాయి రామ్ రెడ్డి, ఘనీ మరియు ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి -- శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవం

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ (293 సూరారం డివిజన్) పరిధిలోని సూరారం గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి -- శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవానికి దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి.

## క్యాట్ లెవల్-2 పోటీకి శ్రీ చైతన్య పాఠశాల ఎస్. ఆర్. నగర్ విద్యార్థుల ప్రతిభ

### అభినందనలు తెలిపిన అధ్యాపకులు

హైదరాబాద్ 8 ఫిబ్రవరి( వాయిస్ టుడే): రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ క్యాష్ లెవల్ 2 పరీక్షా ఫలితాలలో రాష్ట్రంలోనే అత్యధికంగా విద్యార్థులు నగదుతో పాటు సర్టిఫిరేట్స్, మెడల్స్ శ్రీ చైతన్య పాఠశాల ఎస్. ఆర్. నగర్ బ్రాంచ్ విద్యార్థులు సాధించి ప్రభంజనం సృష్టించారు. హాజరైన 253 విద్యారులకు 244 ప్రతిభ చాటారు. క్యాష్ ప్రైజ్ మొత్తం 37, 000 సాధించారు. మాట్ 95 మంది, ప్యాట51, చాట్ 98 మంది మొత్తం 214 మంది విద్యార్థులు తమ ప్రతిభా చాటిన శివ రామకృష్ణ ఆర్ ఐ కోర్డినేటర్ మురళికృష్ణ.. ప్రిన్సిపాల్ లావణ్య. విద్యార్థులకు చెక్కులు.. గోల్డ్ మీడిల్స్..సర్టిఫికెట్




అందజేసి అభినందించారు... . ఈ కార్యక్రమంలో దీన్ ఒమేష్.. ఐపియల్ ఇన్ చార్జ్ రవిశంకర్ . ఐకాన్ ఇంచార్జి వాణి, సి.బ్యాచ్. లావణ్య, ఒలంపియాడ్ ఇన్ చార్జి పద్మావతి పాల్గోని విద్యార్థులను అభినందించారు.



## మహా శివరాత్రి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 08:: చాదర్‌ఘాట్‌లోని శ్రీ నందిశ్వర శంకర్ జీ దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్, సీనియర్ అడ్వొకేట్ భూరం శంకర్ తెలిపారు. మహా శివరాత్రి ఏర్పాట్లపై అడ్వొకేట్స్ ప్రతినిధులతో ఆదివారం భూరం శంకర్ సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వొకేట్స్ భూరం శంకర్ను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ అడ్వొకేట్ భూరం ఇందిర, కాసుల వినోద్, కొండూరు వినోద్ కుమార్, కనుగు దేవేందర్, మల్లికార్జున్, శ్రీనివాస్, మించు ఆనంద్ రావు, నర్రా సాయి కిరణ్, ఎం. విష్ణువర్ధన్ రావు, కె. రమణ, ఎం. నగేష్, ఎం.దీపిక తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ద్రోహి బీఆర్ఎస్

**బీసీ బిల్లును అడ్డుకున్న వ్యక్తికి బీఫామ ఎలా ఇస్తారు.?**

**బహుజన సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి**

**జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్**



హైదరాబాద్,ఫిబ్రవరి 08: బీసీల ద్రోహి బీఆర్ఎస్ పార్టీఅని జాతీ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ ఆరోపించారు. కాచిగూడ మోతిమార్కెట్ లోని బీసీ మహాసభ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల వేళ ఆ పార్టీ బండారం బట్టబయలైందన్నారు. కోర్టుల్లో కేసు వేసి బీసీ బిల్లుకు మోకాలడ్డిన వ్యక్తికి మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో బీ ఫామ్ ఇచ్చి బీసీల పట్ల తమ చిత్తశుద్ధి ఏంటో గులాబీ నేతలు చెప్పకనే చెప్పారన్నారు. బీసీల పోరాట ఫలితంగా ప్రభుత్వం జీవో నెంబర్ 9ని తెస్తే.. దానిని వ్యతిరేకిస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన దుర్మార్గుడికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. ఓవైపు గులాబీ నేతలు బీసీల పట్ల కపట ప్రేమను ఒలకబోస్తూనే... మరోవైపు తమ పార్టీ నాయకులతో బీసీ బిల్లును అడ్డుకున్నారని రాజేందర్ పటేల్ గౌడ్ ఆరోపించారు. బీసీల ఎదుగుదలను బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందనటానికి ఈ ఘటనే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా గులాబీ నేతలు బహుజన సమాజానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే.. బీసీ బిల్లును అడ్డుకున్న వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. బీసీలకు నమ్మక ద్రోహం చేసిన గులాబీ పార్టీని ఈ ఎన్నికల్లో బొందపెట్టాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.



## జర్నలిస్టుల సేవలు మరువలేనివి: గడ్డం రవికుమార్

### ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ఉప్పల్, ఫిబ్రవరి 08: ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతనంగా ఏర్పడిన అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ మరియు కమిటీ సభ్యులకు ఆదివారం ఘనంగా సన్మానించారు.రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు కార్యాలయంలో నూతనంగా ఏర్పడిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కిషోర్ కి మరియు వారి కార్యవర్గ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు, విశ్వబ్రాహ్మణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి పాల్గొన్నారు.



## మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8(వాయిస్ టుడే): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గజ్వేల్ లోని మల్లన్న సాగర్ నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ (=ఢ=) లోని 8వ ,9వ 10వ మరియు,11వ,12వ 19వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలిసి గజ్వేల్ పట్టణంలో బైక్ ర్యాలీ తో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పూర్తిస్థాయి నిధులు రావాలన్నా రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి,, మాజీ డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి, బండి రమేష్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# పోలీసుల తీరుపై ఎంపీ వద్దిరాజు ఆగ్రహం

## ప్రచారానికి అడ్డంకులు సృష్టిస్తున్నారంటూ విమర్శ



కొత్తగూడెం: పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలకుల ప్రోద్బలంతో పోలీసుల వైఖరి అతిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్ సుజాతానగర్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, పోలీసులు సైరన్ మోగిస్తూ వీడియో చిత్రీకరణ చేయడం ద్వారా ఇబ్బందులు కలిగించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పోలీస్ వ్యవస్థను ఆధునీకరించి మౌలిక సదుపాయాలు కల్పించడంతో దేశవ్యాప్తంగా మంచి పేరు వచ్చిందని ఆయన గుర్తుచేశారు. అలాంటి వ్యవస్థను మర్చిపోయి ప్రధాన ప్రతిపక్షానికి చెందిన తమ పార్టీ నాయకులపై జులుం ప్రదర్శించడం శోచనీయమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఒక రాజకీయ పార్టీగా ప్రచారం చేయడం, సభలు--సమావేశాలు నిర్వహించడం, ప్రజలను కలిసి ఓట్లు అడగడం బీఆర్ఎస్ హక్కు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులకు పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ పోలీసుల ద్వారా బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తున్నారని ఆరోపించారు. ఇల్లందు, మేడ్చెల్ ప్రాంతాల్లో తమ పార్టీ నాయకులను పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి బెదిరింపులకు పాల్పడుతున్నారని, కేటీఆర్ సమావేశాలకు అడ్డంకులు సృష్టించడం తీవ్ర ఆక్షేపణీయమన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, ఈ వాస్తవాన్ని గ్రహించి వ్యవహరించాలని పోలీసులకు హితవు పలికారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, డివిజన్ అభ్యర్థి చింతలపూడి పార్వతి, సీపీఐ నాయకుడు బొడ్డు కేశవరావు, బీఆర్ఎస్ నాయకులు పెద్దమళ్ల నరేంద్ర కుమార్, గూని వీరభద్రరావు, లావుద్య సత్యనారాయణ, చింతలపూడి జగన్, కనుగుండ్ల నిర్మల, అల్వాల కార్తీక్ తదితరులు ప్రసంగించారు. మహ్మద్ ఇర్ఫాన్, బొమ్మిడి రమాకాంత్ యాదవ్, నవతన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## తారక్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు ఉచిత వైద్య శిబిరం

హైద్రాబాద్ (వాయిస్ టుడే ):తుర్కపల్లి మండలం తుర్కపల్లి గ్రామంలో గల తారక్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తారక్ డయాగ్నొస్టిక్ సెంటర్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం నందు తుర్కపల్లి గ్రామ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఉచితంగా బిపి షుగర్ న్యూరోపతి పరీక్షలు నిర్వహించి ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజకుమార్ చే ఉచిత కన్సల్టేషన్ నిర్వహించారు. తదనంతరం డాక్టర్ సలహా మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ ఉచిత వైద్య శిబిరం నందు 100 మంది వరకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తారక్ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు కొండల్ రెడ్డి మరియు పడిగం భానుశంకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా క్యాంప్ నిర్వాహకులు మాట్లాడుతూ తుర్కపల్లి గ్రామ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు వారి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల పెద్ద పెద్ద వ్యాధుల బారిన పడకుండా నివారించుకోవచ్చునని ఈ అవకాశాన్ని ప్రజలకు కల్పించడం కోసం సహకరించిన, శ్రీ ఆర్కే హాస్పిటల్ డాక్టర్ చావా రాజ్ కుమార్ కి, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## కాంగ్రెస్ నాయకులు పాలన మర్చిపోయి కాలక్షేపం చేస్తున్నారు: ఎంపీ వద్దిరాజు

కొత్తగూడెం : కాంగ్రెస్ పాలకులు ఈ రెండేళ్లలో చేసిందేమీ లేదని,వాళ్లు చెప్పుకునేందుకు ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని లేదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దుయ్యబట్టారు.అదే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి చెప్పుకోవడానికి ఎన్నో అంశాలు ఉన్నాయని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.తెలంగాణ ఏర్పడిన కొత్తలోనే మిషన్ కాకతీయ పథకానికి మహానేత కేసీఆర్ రూపకల్పన చేసి చెరువులు,కుంటలు బాగు చేశారన్నారు. కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 52వ డివిజన్ మేదరబస్తీలో అభ్యర్థి ధారావత్ అనితను భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎంపీ రవిచంద్ర, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితరులు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, కేసీఆర్ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలందరికి పరిశుభ్రమైన తాగునీరు అందించారని చెప్పారు.అదే పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హర్ ఘర్ జల్ పేరుతో కాపీ కొట్టిందని పేర్కొన్నారు.కేసీఆర్ పాలనలో కొత్తగూడెం జిల్లా కేంద్రంగా ఏర్పడి హైదరాబాద్ నగరానికి ధీటుగా అభివృద్ధి చెందిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.బీజేపీ, కాంగ్రెస్ లకు రాష్ట్రం నుంచి 8 మంది చొప్పున మొత్తం 16 ఏంపీలు ఉన్నా కూడా నిధులు తీసుకు రావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు.రాష్ట్రాన్ని సాధించడమే కాక అన్ని విధాలా అభివృద్ధి చేసిన కేసీఆర్ జాతిపితగా పేరుగడిస్తే, రేవంత్ రెడ్డిని ప్రజలు బూతుపిత అంటున్నారని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ నాయకులు ప్రచారానికి వచ్చినప్పుడు బాకీ కార్డులను వాళ్ల ముఖాలపై కొట్టి ఇచ్చిన హామీల గురించి నిలదీయాలని కోరారు.ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలను పాలకులు పోలీసుల చేత వేధింపులకు గురి చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.అయినా కూడా క్రమశిక్షణ,నిబద్ధత కలిగిన గులాబీ సైనికులు భయపడబోరని స్పష్టం చేశారు.కాంగ్రెస్ నాయకులు డబ్బు సంచులతో కొత్తగూడెం లో తిరుగుతున్నారని,వాళ్లిచ్చేవి తీసుకుని ఓటు మాత్రం కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దిల్ సింగ్,లక్కినేని సురేందర్,హరిసింగ్ నాయక్,బొమ్మిడి రమాకాంత్ యాదవ్, మామిడి శ్రీనివాస్,దూడల బుచ్చయ్య,నవతన్,దూడల కిరణ్,లఖన్,మోతి,పాషో,శివ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అభ్యర్థి విభిన్న ప్రచారం



రాయికల్ ( వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలో పురపాలక సంఘం ఎన్నికల వేళ విభిన్న ప్రచారాలు కనిపిస్తున్నాయి 11వ వార్డు జనసేన కౌన్సిలర్ అభ్యర్థిగా పాలేపు బాలరాజు పోటీ చేస్తున్నారు ఆయన తోపుడు బండి పై కరపత్రాలు పంచుతు వినూత్నంగా ప్రచారం చేశారు. సామాన్యుడికి రాజకీయం చేరువలో పవన్ కళ్యాణ్ మార్గదర్శనం లో ముందుకు సాగుతున్నమని ఓటర్లు అమూల్యమైన ఓటు వేసి గెలిపించి ఒక్క అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## జహీరాబాద్ మునిసిపల్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా చంద్రశేఖర్

**TMREIS వైస్ చైర్మన్ & ప్రెసిడెంట్ ఎం.డి ఫహీం ఖురేషీ**

**రాష్ట్ర సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి**



ఝరాసంగం ఫిబ్రవరి 08 (వాయిస్ టుడే) : జహీరాబాద్ పట్టణంలోని 06 వ వార్డ్ లో మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనా భాయ్ గారు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొని ఆ ప్రాంత ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు...ఈ ప్రచార ర్యాలీలో మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా జడ్పీ ఛైర్మన్ సునీత పాటిల్ ,ఝూరసంగం మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ , కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి గారు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ , పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 41,31 వార్డులలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**మత్స్యకారులను ఆదుకున్నది కేసీఆర్ గారని మర్చిపోవద్దు**

**మైనార్టీలకు అండగా నిలిచింది కేసీఆర్**

**కరెంట్ లేని తెలంగాణలో వెలుగులు నింపింది కేసీఆర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 8: నిర్మల్ పట్టణంలోని 41 మరియు 31 వార్డులలో ఈరోజు సాయంత్రం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు చేరుకొని కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఓటు అభ్యర్థించారు. అన్ని వర్గాలను కడుపులో పెట్టుకుని చూసుకున్న కేసీఆర్ గారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, రాథోడ్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు నెం.3లో జోరుగా టీమ్ డీఎస్‌బీ ప్రచారం

**శడేగల సతీష్ బాబు తరపున ఇంటింటి ప్రచారం**

**స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ**

తుర్కపల్లి, ఫిబ్రవరి 08: (వాయిస్ టుడే) మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మెడ్చల్ జిల్లా తుర్కపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. శనివారం వార్డు నెం.3లో టీమ్ డీఎస్‌బీ (డేగల సతీష్ బాబు) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో మెడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఇన్‌చార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి పాల్గొని స్థానిక ప్రజలను కలుసుకున్నారు. శడేగల సతీష్ బాబు మరియు వారి టీం ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్ల అభివృద్ధి, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని నాయకులు తెలిపారు. అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా పనిచేస్తామని, వార్డు సమగ్ర అభివృద్ధికి అందరి సహకారం అవసరమని కోరారు. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని మద్దతు ప్రకటించడం విశేషం. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. వార్డు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తుర్కపల్లి ప్రాంతంలో ప్రచారం రోజురోజుకు వేడెక్కుతూ రాజకీయ వాతావరణం మరింత ఉత్కంఠభరితంగా మారుతోంది.




## 28న వరంగల్‌లో నమూనా రాకెట్ లాంచింగ్

**హయగ్రీవాచారి గ్రౌండ్ నుంచి నింగిలోకి దూసుకెళ్లనున్న రాకెట్**

**ఆవిష్కృతం కానున్న చరిత్రాత్మక ఘట్టం**

**అంతరిక్షంపై ఆసక్తి కలిగిన విద్యార్థులు పాల్గొనవచ్చు**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లా చరిత్రలో మొదటి సారిగా చారిత్రక ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఈ నెల 28న హనుమకొండ కేంద్రంగా రాకెట్ లాంచింగ్ జరగనుంది. రుద్రమ పేరుతో రూపొందించిన నమూనా రాకెట్ హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్ నుంచి నింగిలోకి దూసుకుపోనుంది. ఈ నెల 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇస్రో స్పేస్ ట్యూటర్ ఏటీడీఆర్ఎల్(అనిసియంట్ టెక్నాలజీస్ డిజైన్ అండ్ రీసెర్చ్ ల్యాబ్) కంపెనీ వ్యవస్థాపకుడు శశాంక్ భూపతి నేతృత్వంలో వరంగల్ ఎన్ఐటి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) సహకారంతో దేశంలోనే మొదటిసారిగా హనుమకొండ హయగ్రీవాచారి గ్రౌండ్ లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సైన్స్, అంతరిక్షంపై అవగాహన సదస్సు ఉంటుందని..ఆ తర్వాత రుద్రమ అని నామకరణం చేసిన మోడల్ రాకెట్ ను నింగిలోకి పంపించనున్నారు. ఇది ఉమ్మడి వరంగల్ చరిత్రలో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపో నుంది. అదేవిధంగా ఈ నెల 15 నుంచి 27వ తేదీ వరకు భద్రకాళి ట్యాంక్ బండ్ పై ప్రతిరోజు సాయంత్రం 6గంటల నుంచి 11 గంటల వరకు టెలిస్కోప్ లతో నక్షత్ర విహంగ వీక్షణ కార్యక్రమాలు(స్టార్ గేజింగ్)ను కూడా నిర్వహిస్తారు. అంతరిక్షంపై ఆసక్తిగల అన్ని వర్గాలవారు ముఖ్యంగా స్కూల్, కాలేజీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని.. దీనికి ప్రవేశం ఉచితమని శశాంక్ తెలియజేశారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను శనివారం వరంగల్ నిట్ లో డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాదర్ సుబుధి,వరంగల్ నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,ఇస్రో నిట్ నోడల్ అధికారి ఆంజనే యులు,కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్ రెడ్డి ఎక్స్ ప్లోర్ పేరుతో ఆవి ష్కరించారు. ఈ బృహత్ కార్యక్రమాన్ని ప్రజలు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆసక్తి కలిగినవారు ఎక్స్ ప్లోర్ పోస్టర్ పై గల క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసుకొని ఉచితంగా ప్రవేశం పొందవచ్చని తెలిపారు.

# రాయికల్‌లో విభిన్నం రాజకీయం

**బిజెపి జనసేన స్వతంత్రులే కీలకం**

**పెరిగిన బిఆర్ ఎస్ హావా**

**సత్తా చాటే కాంగ్రేస్**

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణం పురపాలక ఎన్నికల రాజకీయ విభిన్న పోరు సాగుతుంది, డి అంటే డి అన్నట్లుగా ప్రదాన పార్టీలు పోటీపడగా మూడు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు గడప గడపకు వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు విందులు హామీలతో ఓటర్లను యువతను కుల సంఘాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు చివరి నోటిఫికేషన్ రాగానే అనూహ్యంగా వ్యాపారవేత్త కటుకం రవి బి ఆర్ ఎస్ పార్టీ లో పార్టీలో



చేరగా కొద్దీ కాలంనుండి నేరాశ్యంలో ఉన్న కార్యకర్తల్లో జోష్ కనిపిస్తుంది భారతీయ జనతా పార్టీ సైతం గట్టి పోటీలో ఉండగా అధికార కాంగ్రేస్ పార్టీ అభ్యర్థులు విజయం మాదే అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**జనసేన స్వతంత్రులే కీలకం**

జనసేన పార్టీ అభ్యర్థులు ఆరు స్థానాలతో పోటీకి చెయ్యగా పోటీ దారులు ఎక్కవగా ఉన్న వార్డులలో వారికీ విజయం వారించే అవకాశం ఉంది పవన్ కళ్యాణ్ చరిష్మా వీరికి తోడ్పాటు కాగ కాంగ్రేస్ పార్టీ భిపామ్ అశించి రాకపోవడంతో స్వత్రంత అభ్యర్థులు గతంలో ఓడిపోయినా సింపతితో గెలిచే ఆవకాశం కనిపిస్తోంది

**మెజారిటీ కష్టమే**

ప్రస్తుతం ఉన్న సందర్భంలో మెజారిటి ఏపార్టీకి వచ్చే అవకాశం లేదనిపిస్తోంది ప్రస్తుతం ఉన్న రాజకీయ పార్టీలలో బలంగా నడుస్తున్న ప్రచార పర్వంలో పోటీలో ఉన్న అభ్యర్థులను చుస్తే ఎ పార్టీకి పూర్తి కౌన్సిలరు స్థానాలు వచ్చేల కనిపించడం లేదు చేర్మన్ స్థానానికి హంగ్ తప్పదని అనిపిస్తుంది.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం 9 ఫిబ్రవరి 2026

# కొట్లాడి టిక్కెట్ ఇప్పించా.. గెలిపించే బాధ్యత గ్రామస్తులదే

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్,ఫిబ్రవరి 08(వాయిస్ టుడే):కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో కొట్లాడి 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి మమత-మల్లేశంకు టిక్కెట్ ఇప్పించానని, తన శ్రమ వృథా కాకుండా ఆమెను గెలిపించుకోవాల్సిన బాధ్యత సదాశివపల్లి గ్రామస్తులపైన ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఏడవ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి గ్రామంలో డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత కు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సదాశివ పల్లి ప్రజలంతా ఏకమై ఆమెను గెలిపిస్తారనే నమ్మకంతోనే మమతకు సీటు ఇప్పించినట్లు ఆయన వివరించారు.ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని,కన్నతల్లి లాంటి ఊరుకు సేవ చేసే అదృష్టం బండి మమతకు దక్కిందని ఆయన చెప్పారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ ను గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు.సదాశివపల్లి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచే కాకుండా సుడా నిధులతో కూడా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.బండి మమతను కార్పొరేటర్ గా గెలిపిస్తే ఈ గ్రామానికి అవసరమైన పనులకు నిధులు కేటాయిస్తానని



చెప్పారు.మమతను సదాశివపల్లి ప్రజలు గెలిపిస్తారని నమ్మకం తనకు ఉందని,ఆ నమ్మకాన్ని వమ్ము కాకుండా చూడాల్సిన బాధ్యత సదాశివపల్లి గ్రామస్తుల పైననే ఉందని ఆయన పేర్కొన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమతను గెలిపించడం ద్వారా సదాశివపల్లి గ్రామస్తులు అభివృద్ధికి బాట వేయాలన్నారు.అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత,డివిజన్ పార్టీ అధ్యక్షుడు బండి మల్లేశం, మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వయ్య గౌడ్,బండారి రమేష్,ముస్కు ఉపేందర్ రెడ్డి,పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్, మోరపల్లి రమణారెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాసరావు,ఊట్కూరి వెంకట రమణారెడ్డి,మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ,తిరుమల్ రెడ్డి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి,డాక్టర్ రాజశేఖర్ రెడ్డి,మాడ తిరుపతిరెడ్డి,గొల్లెన గొల్లెన కొమురయ్య, హరీష్, బుర్ర శ్రీధర్,బొట్ల కిషన్,బుర్ర తిరుపతి గౌడ్,సాయిరి దేవయ్య,కానిగంటి రమేష్,తమ్మిశెట్టి రాజేష్,దుడ్డెల కుమార్, దూలం దేవేంద్ర, మడుపు ప్రేమ్ కుమార్, రామిడి తిరుపతి,సాదవేణి సత్తయ్య, సింగిరెడ్డి అనంతరెడ్డి, ఏనుగు చుక్కారెడ్డి, ఏనుగు ఎల్లారెడ్డి, ఏనుగు కోటి, సింగిరెడ్డి మనోహర్ రెడ్డి, సింగిరెడ్డి మల్లారెడ్డి,బండి చంద్రయ్య, ఎండీ బాబు,నాగెల్లి నర్సయ్య, లచ్చయ్య, కందుకూరి వెంకటస్వామి,కిషన్, భాస్కర్,నాగిశెట్టి రాజయ్య, బక్కారెడ్డి, భాగ్యలక్ష్మి, కోంద్ర సురేష్, కనకం అశోక్, వేగోళపు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## లారీ రవాణాలో గ్రానైట్ బండ రాళ్ల ముప్పు

**మండల ప్రజల్లో భయాందోళన**

చిగురుమామిడి, ఫిబ్రవరి 8 (వాయిస్ టుడే): మండల పరిధిలో గ్రానైట్ పెద్ద సైజు బండ రాళ్లను లారీల ద్వారా తరలిస్తున్న క్రమంలో చోటు చేసుకుంటున్న నిర్లక్ష్య ధోరణి ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ రవాణా జరగడంతో తరచూ భారీ బండ రాళ్లు రోడ్లపై పడిపోతూ ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఇటీవల చిగురుమామిడి మండలం సీతారాంపూర్ స్టేజి సమీపంలో ఆదివారం జరిగిన ఘటన స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. లారీలపై అధిక లోడ్ వేసి, గ్రానైట్ బండ రాళ్లను తగిన విధంగా కట్టివేయకపోవడం వల్ల ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ఈ లారీలు రహదారులపై ప్రయాణించడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు గ్రానైట్ రాళ్లు అకస్మాత్తుగా రోడ్డుపై పడిపోవడంతో వాహనాలు హఠాత్తుగా ఆగిపోవడం, దారి మళ్లించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. చిన్నపాటి అప్రమత్తత లోపించినా ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు కూడా ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, గ్రానైట్ రవాణాపై కఠిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లారీలకు తప్పనిసరిగా భద్రతా నిబంధనలు అమలు చేయడంతో పాటు, నిర్లక్ష్యంగా వ్యవహరించే లారీ యజమానులు, డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు పదేపదే పునరావృతం అవుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు గ్రానైట్ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు కలిగించే ఈ తరహా ఘటనలను అరికట్టకపోతే పెద్ద ప్రమాదం తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు. కాగా ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అయితే భవిష్యత్తులో ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. మండల ప్రజల భద్రత కోసం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.



## వైభవంగా శ్రీ యాలాల మల్లిఖార్జున స్వామి జాతర

**- భక్తితో బోనాలు, నైవేద్యాల సమర్పణ**

**ఆలయ ప్రాంగణంలో మార్మోగిన దైవ నామస్మరణలు**

చిగురుమామిడి, ఫిబ్రవరి 8 (వాయిస్ టుడే) : చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో శ్రీ యాలాల మల్లిఖార్జున స్వామి జాతరను గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవాబుపేట నరసింహస్వామి గుట్టపై వెలసిన మల్లిఖార్జున స్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జాతర ఉత్సవంలో భాగంగా గ్రామంలోని యాదవ కులస్తులు సంప్రదాయబద్ధంగా బెల్లం పానకంతో వండిన బోనాలను ఇష్టదైవానికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. శివసత్తుల పూనకాలు, ఒగ్గు పూజారుల ఢమరుక నాదాలు, “యాలాల మల్లిఖార్జున స్వామి గోవిందా” అనే నామస్మరణలతో ఆలయ పరిసరాలు భక్తి పరవశంతో మార్మోగాయి. ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో భక్తులు మల్లన్న పట్నాలు వేసి, మల్లన్న చరిత్రను పాటల రూపంలో వివరించడం విశేషంగా ఆకట్టుకుంది. ఈ జాతర మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు హుస్నాబాద్, సైదాపూర్, బొమ్మనపల్లి, సుందరగిరి, ఇందుర్తి, చిన్న ముల్కనూర్, కరీంనగర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి తమ ఇష్టదైవమైన మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తుల సహకారంతో అన్న ప్రసాద ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహణ చేపట్టారు. ఈ జాతర మహోత్సవ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు పోతరవేణి నర్సయ్య, ఉపాధ్యక్షుడు మర్రి రాజయ్య, కార్యదర్శి ఆసర సంజీవ్, డైరెక్టర్లు మర్రి ఐలయ్య, నరేందర్, పోతరవేణి కనుకవ్వ, తోట్ల తిరుమల, గ్రామ సర్పంచ్ దంపతులు గూళ్ళ రజిత--రాజు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అబాకాస్ పోటీల్లో బొమ్మనపల్లి విస్డం స్కూల్ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన



చిగురుమామిడి, ఫిబ్రవరి 8 (వాయిస్ టుడే): కరీంనగర్ నగరంలోని కల్యాణి గార్డెన్‌లో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అబాకాస్ పోటీ పరీక్షల్లో చిగురుమామిడి మండలం, స్థానిక బొమ్మనపల్లి విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. ఈ పోటీల్లో పాఠశాల నుంచి పాల్గొన్న 1వ తరగతి విద్యార్థిని జు. దీపిక ప్రథమ బహుమతిని గెలుచుకోగా, 3వ తరగతి విద్యార్థిని ఘా. సహస్ర తృతీయ బహుమతిని, 4వ తరగతి విద్యార్థిని ౦. దీపాన్విత ప్రథమ బహుమతిని కైవసం చేసుకుని పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి కంది సంధ్య మరియు ప్రధానోపాధ్యాయులు శ్రీ మోర సత్యనారాయణ విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే అబాకాస్‌లో ఇలాంటి ప్రతిభ కనబరచడం మా పాఠశాలకు గర్వకారణమని, భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి వెనుక నిరంతర కృషి చేసిన గణిత బోధకులు శ్రీమతి శ్వేత మరియు శ్రీమతి సౌజన్య సేవలను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేసింది. విద్యార్థుల సమగ్ర వికాసానికి ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని, భవిష్యత్తులో కూడా విద్యార్థులను ఇలాంటి పోటీలకు ప్రోత్సహిస్తామని యాజమాన్యం పేర్కొంది.




## జీపీల్,క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానం

గంగాధర,ఫిబ్రవరి 08(వాయిస్ టుడే): రొండ్ల అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మినీ జీపీల్ ,క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.సీజన్ వన్ విన్నర్స్ గా నిలిచినా శ్రీహరి సోల్జర్స్ టీమ్ కు ఒడ్నాల యగ్నేష్,సర్పంచ్ దాసరి శంకరయ్య యువ నాయకుడు ఠాగూర్ బహుమతులు ప్రదానం చేశారు.గంగాధర మండల ఉప్పరమాల్యాల గ్రామంలో గత మూడురోజుల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ దాదాపు 6 టీమ్స్ పాల్గొనడం జరిగింది.మొదటి బహుమతి శ్రీహరి సోల్జర్స్ రెండోవ బహుమతి లడ్డు 11 టీమ్ నిలిచారు. ఈ కార్యక్రమంలో చెక్కబండి ప్రశాంత్ రెడ్డి ,బెజ్జంకి కిరణ్,దూలం ప్రవీణ్, కమాటం శ్రీనివాస్, బిట్టు, గుండ్ల సందీప్,పిల్లి మహేష్, బీమా హరీష్,సాయి, మోతె మధు రెడ్డి, మధు, అంజి, వంశీ, విజయ్, పవన్,అరుణ్,మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



## కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఆదరించాలి

**13వ వార్డు నర్సాపూర్ మున్సిపల్**

**బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేష్ యాదవ్**

నర్సాపూర్ (వాయిస్ టుడే): 11వ తేదీ జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డు అక్క చెల్లెలు అన్నదమ్ములు ప్రజలు తనను ఆశీర్వదించాలని 13వ వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా సేవకున్నిల సేవ చేస్తానని నర్సాపూర్ మున్సిపల్ బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేష్ యాదవ్ అన్నారు ఆదివారం నాడు 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ 11వ తేదీ జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని 13వ వార్డు ప్రజలకు అక్క చెల్లెలు అన్నదమ్ములను కోరారు గతంలో ఉన్న కౌన్సిలర్ అనుభవంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి సహకారంతో 13వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా అభివృద్ధికి తోడ్పడతానని ఆయన తెలిపారు 13వ వార్డు ప్రజలకు నిరంతరం సేవలందిస్తానని కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చిష్ యాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి కార్యకర్తలు 13వ వార్డు గ్రామ ప్రజలు ఓటర్ మహాసేనులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు అక్క చెల్లెలు అన్నదమ్ములు చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఆదరించాలి

**5వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మీరాజు యాదవ్**



నర్సాపూర్ (వాయిస్ టుడే): నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీరాజు యాదవ్ మాట్లాడుతూ ఐదవ వార్డ్ ప్రజలు నన్ను ఆదరించి 11 వ తారీకు జరగబోయే ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని లక్ష్మీ రాజు యాదవ్ అన్నారు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు ప్రతి ఇంటి సమస్యకు పరిష్కారం చూపే ప్రజాపాలననే కాంగ్రెస్ పార్టీ ఎజెండాని ఐదో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మీరాజు యాదవ్ అన్నారు అంతేగాకుండా .5వ వార్డు అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుని తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మా సంకల్పం”అని తెలిపారు.వార్డులో వీధి లైటింగ్ బలోపేతం, సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా భద్రత పెంపు, మహిళలు మరియు యువత కోసం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని ఐదో వాడు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మీరాజు యాదవ్ తెలిపారు మరొక్కసారి ఐదో వాడు అక్క చెల్లెలు అన్నదమ్ములు ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## నిర్మల్ ఆదర్శనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా నరేష్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 8 : నిర్మల్ ఆదర్శనగర్ కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కుర్ర నరేష్ ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వర్ కోశాధికారిగా నగేష్, గౌరవ అధ్యక్షుడిగా దత్తాత్రి ఉపాధ్యక్షులు ప్రసాద్ గంగాధర్ ఎన్నికయ్యారు కార్య నిర్వాహక అధ్యక్షుడిగా తాళ్ల కిషన్ సంయుక్త కార్యదర్శిగా ప్రకాష్ ఆడెపు భోజన్న ప్రచార కార్యదర్శిగా సుబ్బాని సాయిప్రసాద్ ను నియమించారు.

# జ్యోతిరావు పూలే విగ్రహంపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్**

కోనరావుపేట ఫిబ్రవరి 8 (వాయిస్ టుడే) : కోనరావుపేట మండల సుద్దాల గ్రామంలో నిన్నటి రోజు మహనీయుడు జ్యోతిరావు పూలే విగ్రహం పై ఆర్ఎస్ఎస్ గుండాలు దాడి నిరసిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రామచంద్రాపూరం మండలంలో తెల్లాపూర్ గ్రలో పూలే విగ్రహాన్ని తొలగించి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని ఆర్ఎస్ఎస్ మతోన్మాద గుండాలు పోలీసుల సమక్షంలోనే జ్యోతిరావు పూలే విగ్రహం దాడి చేయడం సిగ్గు చేటు అని ఈ దాడి మహనీయుని విగ్రహంపై కాదు దేశంలోనీ ఎస్సి, ఎస్టీ బీసీ సమాజం పైనే దాడి జరిగిందిగా చూడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ గుండాలకు మహాత్మ జ్యోతిరావు పూలే ఎందుకు ఇంత ఓర్వలేని తనం అని అన్నారు... మహాత్మా జ్యోతిరావు పూలే గారు ఈ దేశం లో బ్రాహ్మనిజం నిర్మించిన అసమానతలపై పోరాటం చేయడం



జరిగిందని అన్నారు .. స్త్రీలకు విద్య అందించడం , వితంతు వివాహాలు జరపడం,అంటరానితనాన్ని నిర్మూలించడం ,వంటి సమాజంలో ఉన్న ఆసమనతలపై సమానత్వం కోసం శ్రమిచడని అన్నారు ఇది ఓర్వలేకనే ఆర్ఆర్ఎస్ మతోన్మాదులు ఆయన విగ్రహాలపై దాడులు చేస్తున్నారు అని అన్నారు... అలాగే ఛత్రపతి శివాజీ మహారాజు ను తమవానిగా చెప్పుకుంటూ చరిత్ర వక్రీకరణ చేస్తున్నారు అని అన్నారు..అసలు ఆర్ఎస్ఎస్ సాంఘ్ వంటి వారు ఎప్పుడైనా శివాజీ జయంతులను చేశారో లేదో ఒక్కసారి తమ చరిత్ర ను తెలుసుకోవాలని అన్నారు...అసలు చత్రపతి శివాజీ మహారాజ్ గారి చరిత్ర మొట్టమొదటిసారిగా ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే గారు అని అన్నారు చత్రపతి శివాజీ మహారాజ్ మతానికి వ్యతిరేకంగా పోరాటం చేయలేదని, అతను బ్రిటిష్ రాజ్యాన్ని నుండి మొఘల్ సామ్రాజ్యాన్ని నుండి తన రాజ్యాన్ని రక్షించేందుకు యుద్ధం చేసి విజయం సాధించింది తన రాజ్యాన్నికి పాలకుడు అయ్యాడని అన్నారు. ఆ రోజు అతనికి పట్టాభిషేకం చేయడానికి నిరాకరించిన బ్రాహ్మణులు ఈరోజు శివాజీ మా వాడు అని చెప్పు కోవటం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా ఆర్ఎస్ఎస్ గుండాలు మహనీయుల చరిత్ర తప్పుదోవ పట్టేలా చేస్తున్నా ప్రయత్నాలను ఆపకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజు ,శీను , అజయ్,కిరణ్ సన్నీ, రోషన్ , ప్రసన్న కుమార్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం ప్రకారమే నష్టపరిహారం అందుకున్నాం...

**మాపై ఇతరులు చేస్తున్న ఆరోపణలు నిర్ధారమైనవి కావు..**

**మా భూములపై ఉన్నత అధికారులు పూర్తి విచారణ చేసిన తర్వాతే పరిహారం అందించారు..**

**చిల్లపల్లి తాండ మహిళా రైతు గేనీ బాయ్..**



ఝరాసంగం ఫిబ్రవరి 08 (వాయిస్ టుడే) : జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఝరాసంగం, న్యాల్కల్ మండలాల పరిధిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి (నిమ్జ్ ) ఏర్పాటుకు 2012లో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కాలుష్య రైతు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఇక్కడ యువతకు ఉద్యోగాలు కల్పించడం లక్ష్యం. అందులో భాగంగా కేంద్రం ఆదేశాల ప్రకారం 12635 ఎకరాల ప్రభుత్వ, అసైన్ పట్టా భూములు సేకరించడానికి అధికారులు నిర్ణయించారు. ఇప్పటివరకు 7,500 ఎకరాల పైచిలుకు భూములను రైతుల నుంచి సేకరించి నష్టపరిహారం అందజేశారు. నిమ్జ్ భూ సేకరణలో భాగంగా చీలపల్లి తాండ పరిధిలోని సర్వే నంబర్ 151 లో ఆరుగురు రైతుల పైన 20.33 ఎకరాల భూమి ఉంది. ఇట్టి భూమి రికార్డులలో ప్రభుత్వ భూమిగా నమోదు చేసుకుంటూ వచ్చారు అధికారులు. 2012 నుంచి 20.33 గుంటల భూమి ఆన్లైన్లో ప్రభుత్వ భూమిగా నమోదయింది. ఇట్టి భూమిలో ఆరుగురు రైతులు గత 30 సంవత్సరాల నుండి కబ్జాలో ఉండి పంటలు పండించుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. నిమ్జ్ భూసేకరణ లో భాగంగా ఇట్టి భూమి నష్టపరిహారం అధికారులు మాకు ఇవ్వలేదు. ఇట్టి విషయంపై మేము తెలంగాణ హైకోర్టుకు అప్పీలు చేసినాము.. నిమ్జ్ డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ గారు మా యొక్క కేసును వాపు తీసుకున్నచో నష్టపరిహారం ఇస్తామని తెలిపినారు. తెలంగాణ హైకోర్టులో ఇట్టి కేసును 119/2012 కేసును మేము విత్ డ్రా చేసుకున్నాము. ఇటి కేసు విత్ డ్రా చేసుకున్నట్లు జూన్/ 7 /2024లో కేసును రాజీ కుదుర్చుకున్నట్లు నిమ్జ్ ప్రత్యేక అధికారులకు సమర్పించిన తదుపరి వారు విచారణ వారు పూర్తి దర్యాప్తు చేసిన అనంతరం మాకు నష్టపరిహారం అందజేశారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు ల చుట్టూ తిరిగి కేసుల నుండి రాజి కుదుర్చుకున్న తర్వాత నిమ్జ్ అధికారులు ఇట్టి సర్వే నంబర్ భూములపై పూర్తి విచారణ చేసిన తర్వాత మాకు నష్టపరిహారం అందించారు. మా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మా కుటుంబ సభ్యులపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారు. అసత్యపు ఆరోపణలపై మా కుటుంబ సభ్యులం ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నాం. మాకు ప్రభుత్వ అధికారులు పూర్తి విచారణ అనంతరం మాకు నష్టపరిహారం అందజేశారు. ఈ విషయంలో కొందరు కావాలని మాపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారు. ప్రస్తుతం డబ్బులకు ఆశపడి ఇతరులు చెప్పుడు మాటలు విని మమ్మల్ని వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురి చేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. వీరి ఆరోపణలు నిరాధారణమైనవి కావు. ఈ సమావేశంలో జాదవ్ ధర్మీబాయి, సుమిత్ర బాయ్, మోతి బాయ్ , రేఖ భాయ్, సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.





## గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ముదిగొండ ఫిబ్రవరి 08 (వాయిస్ టుడే) : మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన గౌడ సంఘ పెద్దల ఆధ్వర్యంలో ముదిగొండ మండల గౌడ జన హక్కుల పోరాట సమితి,(మోకు దెబ్బ) కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా వత్సవాయి లక్ష్మీనారాయణ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గడ్డం కుమారస్వామి గౌడ్, బుర్ర ధర్మయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శిగా మేకపోతుల చిన్నచంద్రావు, కొండా రాంబాబు , కార్యదర్శులుగా : పారుపల్లి నాగేశ్వరరావు. మరికంటి రామకృష్ణ,అధికార ప్రతినిధిగా,బెల్లంకొండ అంజిబాబు, పర్స గాని నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ : రేఖా వీరబాబు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా : బిచ్చల శ్రీనివాస్ గౌడ్ గౌరవ సలహాదారులుగా. : బిచ్చల బిక్షం గౌడ్ , పానుగంటి మాధవరావు గౌడ్. బిచ్చల ధనమూర్తి గౌడ్. పరసగాని గోపి గౌడ్. మరికంటి వీరబాబు గౌడ్. దారగాని బాబు గౌడ్. దారగాని శ్రీను గౌడ్ . తదితరులు కమిటీలో చోటు దక్కిన వారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలను ఖమ్మం జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి(మోకు దెబ్బ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరావు గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు. బిచ్చాల అన్వేష్ గౌడ్. గడ్డం ఉపేందర్ గౌడ్. జిల్లా ప్రధాన కార్యదర్శి. మరికంటి వెంకట్ గౌడ్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. దావా ముత్యాలరావు గౌడ్ . చేతుల మీదుగా నియామక పత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గౌడ హక్కుల కోసం, గౌడ జాతి పరిరక్షణ కోసం, గీత వృత్తిలో అనేక రకాలైన లోటుపాటులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి కావాల్సిన సహాయాన్ని అందించేలా కృషి చేయాలని వారు కోరారు.



## ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు నిర్మల ఎస్పి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 8 : నిర్మల్ మున్సిపాలిటీలకు జరగనున్న ఎన్నికలను ప్రశాంతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిందని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు ఎన్నికల సమయంలో మొదలుకొని ఫలితాలు వెల్లడించే వరకు అక్కడ ఎటువంటి అవాంఛనీయ గతంలో జరగకుండా జిల్లా అంతట ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.



## పోస్టల్ ఓటును వినియోగించుకున్న నిర్మల్ ఉద్యోగులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 8 : నిర్మల్ మున్సిపల్ ఎన్నికల నిధుల్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ నిర్మల్ ఖానాపూర్ బైంసా మున్సిపల్ కార్యాలయంలో మొదటి రోజు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో తాడిశెట్టి రవికాంత్ దాసు నరేష్ అనురాధ వదల ఉద్యోగ ఉపాధ్యాయులు ఓటు వేసి ఆనందం వ్యక్తం చేశారు రేపటి వరకు ఈ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చని అధికారులు సూచించారు.



## నిర్మల్ కాంగ్రెస్ నాయకులు బిజెపిలో చేరిక

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 8: నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేట్ చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం బిజెపిలో చేరారు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమక్షంలో ప్రవీణ్ పడేలా మురళి ముఖేష్ పరమేష్ సహ యువకులు కమలం గూటికి చేరారు వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు మోడీ నాయకత్వం ఎమ్మెల్యే అభివృద్ధిపై నమ్మకంతోనే పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మెడిసిమ్మ రాజు రవి అశోక్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ బ్యాంక్ బైంసా ఆధ్వర్యంలో 130 మంది నిరుపేదలకు అన్నదానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 8 : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆహారం మిగిలిపోయిందని ఫంక్షన్ హాల్ ఓనర్ శ్రీ వెంకటేష్ రావు గారు ఫోన్ చేయడంతో అట్టి ఆహారాన్ని ఫుడ్ బ్యాంక్ బైంసా వ్యవస్థాపకులు యం ఆంజనేయులు సేకరించి లోకేశ్వరం మండలంలోని గాంధీనగర్, లక్ష్మీ నగర్ గ్రామాలలోని దాదాపు 130 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లిమా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం ఆంజనేయులు మాట్లాడుతూ ఈ మహోన్నత కార్యక్రమానికి ప్రతినెల సహాయం అందజేస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఎక్కడైనా ఆహారం మిగిలిపోతే పారవేయకుండా మాకు సమాచారం ఇచ్చినచో వాటిని సేకరించి ఆకలితో బాధపడే నిరుపేదలకు అభాగ్యులకు అనాధలకు అందజేస్తామని తెలియజేయడం జరిగింది.




## ఓటు వేయండి ఆశీర్వదించండి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 8: నిర్మల్ మున్సిపల్ ఎన్నికలవేళలో ప్రచార హోరు పతాకాస్థాయికి చేరింది ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లు ప్రసన్నం చేస్తున్నారు అన్నా రావాలి దీవించాలి అంటూ భావోద్వేగా మద్దతు కోరుతున్నారు గత అభివృద్ధి పనులను వివరిస్తూ భవిష్యత్తు హామీలతో ఓటర్లను ఆకట్టుకుని ప్రయత్నం చేస్తున్నారు వార్డుల్లో ఎటు చూసినా ప్రచార రతాలు కార్యకర్తలు కోలహాలుతో వాతావరణం ఉత్కంఠంగా నిర్మల్ వాతావరణం చేరింది ఎవరు గెలుస్తారు తెలియదు.



## ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను ఆదరించండి

### బిఎస్పీ నిర్మల్ జిల్లా అద్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 8: నిర్మల్ మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ కౌన్సిలర్ అభ్యర్థులను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మీడియాతో బిఎస్పి నిర్మల్ జిల్లా అద్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే ప్రశ్నించే గొంతుకలను మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలు ఆలోచిస్తున్నారని జగన్ మోహన్ అన్నారు. బిఎస్పి అభ్యర్థులు విద్యావంతులైన సామాజిక స్పృహ కలిగిన అభ్యర్థులను బరిలో ఉంచామని అన్నారు,ఉన్నత విద్యవంతురాలు కుమారి దేవ శృణయ మంజులపూర్ వార్డు నంబరు(19) అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న బీఎస్పీ కౌన్సిలర్ బలపరిచిన అభ్యర్థులను ఆదరించాలని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని కూడబెట్టుకొని మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించుకోవడమే తమ ప్రదాన ఏజెండా అని ఆయన ప్రకటించారు. ప్రజల మద్దతుతో విజయం సాధిస్తుందని ప్రజల విశ్వాసం బిఎస్పికి ఉన్నదని తెలియజేశారు.మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు,మాన్యశ్రీ కాన్షీరాం గారి,ఆశయాల కోరకై గెలుపు కోరకై కృషి చేయాలని బిఎస్పి నాయకులకు,బహుజన వాదులకు కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో నీలి జెండా ఎగురవేయుటకు కృషి చేయాలని కోరారు. నేడు బహుజనవాదుల గెలుపు నేటి సమాజానికి అవసరమని జగన్ మోహన్ అన్నారు, ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా ప్రజల శ్రేయస్సు కోరకు పోటీ చేస్తున్న బీఎస్పీ గెలుపు ప్రజలకు గెలుపుగా కానున్నదని అన్నారు. వజ్రాయుధం లాంటి ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రశ్నించే గొంతుకలను గెలిపించుకోవాలని హితవు పలికారు,మేధావులు ఆలోచించి బిఎస్పీని ఆదరించాలని జగన్ మోహన్ కోరారు. బీఎస్పీ నిర్మల్ జిల్లా మహిళా ఇన్చార్జి ఎస్కే లక్ష్మి, ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు కొక్కరకారి రాజేష్ ప్రధాన కార్యదర్శి తుడిచెర్ల సంజయ్ నియోజకవర్గ ఇన్చార్జి జోసెఫ్ గంగయ్య మంజులాపూర్ బీఎస్పీ నాయకులు దేవ రవికుమార్, బిఎస్పి యువ నాయకులు పోట్ట అరుణ్,దేవేందర్,పోట్ట ప్రశాంత్ ,దేవ సుదీర్,దేవ సూర్య, మైల హరీష్ పాల్గొన్నారు, మరియు పెద్ద ఎత్తున యువకులు మహిళలు పాల్గొన్నారు.

# 9వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కేతావత్ సురేఖ అమర్ సింగ్‌కు మద్దతుగా ఆర్ఎస్పి, కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం

**అభివృద్ధి,ప్రజా ఆశీర్వాదమే కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి నాంది**

**– కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్**



నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి సురేఖ అమర్ సింగ్ విజయాన్ని కాంక్షిస్తూ రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా కన్వీనర్ కటారి రాములు, బోడ అనిల్ మరియు కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్ ల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా ఆశీర్వాదమే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేతవత్ సురేఖ అమర్ సింగ్ విజయానికి నాంది పలుకుతుందని అన్నారు, గత టిఆర్ఎస్ హయాంలో వర్ని చౌరస్తా నుండి నాగారం వరకు సింగిల్ రోడ్డు, రోడ్డు వెడల్పు కు నోచుకోలేదని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు మమ్మ షబ్బీర్ అలీ గార్లు శంకుస్థాపన చేసి, 150 కోట్లతో నిధులు కేటాయించి రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయని ఇది అభివృద్ధికి నిదర్శనం అని అన్నారు, డివిజన్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. స్థానికుడు అయిన సురేఖ అమర్ సింగ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆర్ఎస్పీ జిల్లా కన్వీనర్ కటారి రాములు మాట్లాడుతూ డివిజన్లో ఉన్న మున్సిపల్ కార్మికులు, ఈఎస్ఐ హాస్పిటల్ కార్మికులు, ఎలక్ట్రిసిటీ కార్మికులను ప్రత్యక్షంగా కలిసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, గల్లీలో కూడా ఉంటే డివిజన్ అభివృద్ధికి ఉపయోగపడు తుందని అన్నారు, కేతావ సురేఖ అమర్ సింగ్ కాంగ్రెస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేతావత్ సురేఖ అమర్ సింగ్, బోడ అనిల్, నరేష్, నాని, దీపక్, విజయ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీల్లో నిర్మల్ జిల్లా విద్యార్థుల ప్రతిభ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 8 : హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవా పరీక్షలు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అక్షర ఇంగ్లీష్ మీడియం విభాగంలో నాలుగో ర్యాంక్ ఉర్దూ మీడియం విభాగంలో ఉర్దూ ఉన్నత పాఠశాల నర్సాపూర్ జి విద్యార్థి ఆఫీను రెండో ర్యాంకు సాధించారు సమాజం పట్ల విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులు అధికారులు సూచించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం 9 ఫిబ్రవరి 2026

# జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల బిఆర్ఎస్ అభ్యర్ధులను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ మెజార్టీతో గెలిపించాలి

## సిద్దిపేట్ మాజి మంత్రివర్యులు శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు




ఝరాసంగం ఫిబ్రవరి 08 ( వాయిస్ టుడే): జహీరాబాద్ కోహిర్ మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో రోడ్ షోలలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్లకు మాత్రం గంతల మయంగా మారింది.గల్లీల్లో వీధి దీపాలు మార్చడం లేదు గానీ.. రేవంత్ రెడ్డి భాష మాత్రం వీధి రౌడీలా తయారైంది. ఒక ముఖ్యమంత్రి ఉండాల్సిన పద్ధతి ఇదేనా? ఇంత వెకిలిగా ప్రవర్తించడాన్ని మీరు మెచ్చుకుంటున్నారా? కాంగ్రెస్ దద్దమ్మ పాలనలో కేసీఆర్ గారు కష్టపడి కట్టిన మిషన్ భగీరథను కనీసం నడిపే తెలివి కూడా లేకపోయింది. రేవంత్ రెడ్డి వచ్చాక దోమల నివారణకు ఫాగింగ్ లేదు గానీ.. పాలనలో అంతా ఫ్రాడింగ్ నడుస్తోంది.గల్లీల్లో మురుగు నీరు పారుతుంటే.. ముఖ్యమంత్రి నోటి నుంచి అంతకంటే దారుణమైన మురికి మాటలు వస్తున్నాయి. రేవంత్ రెడ్డి పాలనలో పేదలకు స్కీంలు బంద్ అయ్యాయి, కాంగ్రెస్ నాయకులకు స్కాంలు మాత్రం ఫుల్లుగా నడుస్తున్నాయి.

రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏమీ లేదు.. గొప్పగా చెప్పుకోవడానికి ఒక్క పని లేదు. అందుకే కేసీఆర్ మీద విషం చిమ్మే మాటలు మాట్లాడుతున్నాడు. ఆయన పాలనలో పిచ్చితనమే తప్ప పచ్చదనం ఎక్కడా లేదు. తండ్రి వయస్సు ఉన్న కేసీఆర్ గారిని పట్టుకొని, కనీస గౌరవం, నీతి లేకుండా మాట్లాడుతున్నాడు. కేటీఆర్‌కు ఇంగ్లీష్ వచ్చని తిడతాడు, నా పొడుగును చూసి నన్ను తిడతాడు. అసలు ముఖ్యమంత్రి అంటే ఇలాగేనా ఉండేది?అతి నీచమైన బూతులు మాట్లాడిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించుకున్నాడు. చరిత్రలో ఎవరైనా నిలవాలి కానీ.. ఇలా రేవంత్ రెడ్డిలా చరిత్రహీనుడిగా మిగిలిపోకూడదు. రేవంత్ రెడ్డికి మున్సిపల్ శాఖ కూడా ఉంది. కానీ ఆయన నోరు కచ్రా .. ఆయన చూస్తున్న మున్సిపాలిటీల్లోనూ అంతా కచ్రానే.

కేసీఆర్ గారు రాష్ట్రాన్ని తెచ్చి, అభివృద్ధి చేసి చూపించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా ఎన్నో పథకాలు ఇచ్చారు. కానీ కాంగ్రెస్ వచ్చాక అవన్నీ బంద్ అయ్యాయి.జహీరాబాద్ అభివృద్ధి కోసం గతంలో రూ. 200 కోట్లు ఖర్చు చేశాం. బాగారెడ్డి పైై ఓవర్ వేయించాం, గల్లీ గల్లీలో రోడ్లు వేయించాం. నేను మంత్రిగా ఉన్నప్పుడు పనుల నాణ్యత చూడటానికి సైకిల్ మీద తిరిగిన రోజులు ఉన్నాయి. కాంగ్రెస్ వచ్చాక జహీరాబాద్ లో ఎక్కడి గొంగలి అక్కడే అన్నట్లుగా తయారైంది. ఒక్క పని కూడా చేయలేదు. తులం బంగారం ఏమైంది అని అడిగితే రేవంత్ రెడ్డి నోరు మెదపడు.. మహిళలకు ఇస్తానన్న రూ. 2500 మహాలక్ష్మి ఏమైంది అంటే మాట్లాడడు. ప్రశ్నిస్తే మాకు నోటీసులు ఇస్తున్నాడు. నాకు నోటీసులు ఇస్తేనో, నా మీద కేసులు పెడితేనో పేదోళ్ల కడుపులు నిండుతాయా? మీరు వంద నోటీసులు ఇచ్చినా భయపడేది లేదు.. మహాలక్ష్మి పైసలు వచ్చే దాకా మీ వెంట పడుతూనే ఉంటాం.

కేటీఆర్ ను తిట్టే బదులు.. రోడ్ల మీద ఉన్న గుంతలు పూడ్చు. ఈ ఎన్నికల్లో ఓటు అనే కొరడాతో ప్రజలు రేవంత్ రెడ్డికి వాతలు పెట్టాలి. నా పొడుగు గురించి, కేటీఆర్ ఇంగ్లీష్ గురించి మాట్లాడే రేవంత్ రెడ్డికి.. ఇంగ్లీష్ రాదు, పాలన రాదు. కేసీఆర్ గారిని చూసి పాలన ఎలా చేయాలో నేర్చుకో. మైనార్టీల సంక్షేమం గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ కు లేదు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ముస్లిం మైనార్టీకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని బీఆర్ఎస్ నిలదీస్తేనే.. దిగివచ్చి అజారుద్దీన్ కు ఇప్పుడు మంత్రి పదవి ఇచ్చారు. బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ.. మేము నియత్ ఉన్న వాళ్లం. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఒక్క హిందూ-ముస్లిం గొడవ జరగలేదు. తెలంగాణ అంటేనే బీఆర్ఎస్ కామ్.. బీఆర్ఎస్ కా నామ్. కానీ ఎంఐఎం పార్టీ మహారాష్ట్రలో బీజేపీతో అంటకాగుతోంది. అక్కడ ఏకంగా మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను బీజేపీతో పంచుకుంది. అక్కడ బీజేపీతో కలిసి పని చేస్తూ.. జహీరాబాద్ లో లౌకికవాదం గురించి మాట్లాడితే ఎలా నమ్ముతాం? రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ ప్రజలను మోసం చేశారు.బాండ్ పేపర్ రాసిచ్చి కూడా రెండున్నరేళ్లలో హామీలు అమలు చేయని వాళ్లు.. ఇప్పుడు మళ్లీ కొత్త బాండ్ పేపర్లు రాసిస్తామంటే ఎవరు నమ్ముతారు? అది అంతా బూటకం. కొత్త పథకాలు ఇవ్వకపోగా ఉన్న పథకాలన్నీ బంద్ పెట్టారు. సర్వేలన్నీ బీఆర్ఎస్ వైపే ఉన్నాయి. జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎగిరేది గులాబీ జహీరాబాద్ లో జరిగిన అభివృద్ధి కేసీఆర్ వల్లే సాధ్యమైంది. అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేయాలి.



# కరీంనగర్‌లో కాషాయ ప్రభంజనం

### బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ -ఎంఐఎం రూ.100 కోట్ల డీల్

### బండి సంజయ్ ఆరోపణలు

### "కరీంనగర్‌కు రక్షణ కవచంగా మారుతా"

### - కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు



కరీంనగర్, ఫిబ్రవరి 08 (వాయిస్ టుడే): మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కరీంనగర్ రాజకీయాలు వేడెక్కాయి. నగరంలో బీజేపీ నిర్వహించిన "విజయ సంకల్ప ర్యాలీ" భారీగా సాగి ఎన్నికల ప్రచారానికి కొత్త ఊపునిచ్చింది. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ మరియు ఎంఐఎం పార్టీలపై తీవ్ర ఆరోపణలు చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీకి 50 సీట్లు ఖాయమని సర్వేలు సూచిస్తున్న నేపథ్యంలో ఆ పార్టీని ఓడించేందుకు కాంగ్రెస్--ఎంఐఎం నేతలు రహస్యంగా సమావేశమై రూ.100 కోట్ల "మ్యాచ్ ఫిక్సింగ్" డీల్ కుదుర్చుకున్నారని ఆయన ఆరోపించారు. ఆ డబ్బుతో ఓట్లను కొనుగోలు చేసి బీజేపీ విజయాన్ని అడ్డుకోవాలని కుట్ర జరుగుతోందన్నారు.

కరీంనగర్ కలెక్టరేట్ రెవిన్యూ గార్డెన్ నుండి టవర్ సర్కిల్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో వేలాది మంది కాషాయ పగిడీలు ధరించి పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై "జై బీజేపీ", "జై మోదీ", "జైజై బండి సంజయ్" నినాదాలతో నగరాన్ని కాషాయ వర్ణంతో నింపేశారు. ప్రతిమ మల్టిప్లెక్స్, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, వెంకటేశ్వర ఆలయం, అమరవీరుల స్థూపం, పోస్టాఫీస్ మీదుగా సాగిన ర్యాలీ ఒక రాజకీయ ప్రభంజనంగా మారింది.

ర్యాలీలో బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జ్ మరియు మహారాష్ట్ర ఐటీ మంత్రి ఆశీష్ షెల్లార్, మాజీ ఎంపీ మరియు సినీనటి నవనీత్ కౌర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం టవర్ సర్కిల్ వద్ద జరిగిన సభలో బండి సంజయ్ మాట్లాడుతూ, "కరీంనగర్‌లో బీజేపీ ఆడుతున్న కబడ్డీ ఆటకు ప్రత్యర్థులు భయపడుతున్నారు. కాంగ్రెస్, ఎంఐఎం కలిసి ఎన్ని కుట్రలు చేసినా ఈ నెల 11న జరిగే ఫైనల్‌లో కబడ్డీ కప్ బీజేపీదే" అని ధీమా వ్యక్తం చేశారు.

బీజేపీ నేతలకు కుటుంబం కంటే దేశం, ధర్మమే ముఖ్యమని పేర్కొన్న ఆయన, "కరీంనగర్ ప్రజలారా... మీ జెండాలను పక్కన పెట్టి నగర అభివృద్ధి కోసం ఒక్కటై బీజేపీని గెలిపించండి. ఈ నగరానికి రక్షణ కవచంగా నేనున్నా" అని పిలుపునిచ్చారు.

ట్రిపుల్ తలాఖ్ రద్దు ద్వారా ముస్లిం మహిళల జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది మోదీ ప్రభుత్వమని చెప్పిన బండి సంజయ్, మత రాజకీయాలతో నగరాన్ని విభజించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బూత్ స్థాయిలో ప్రతి ఓటరును కలసి కాంగ్రెస్--ఎంఐఎం కుట్రలను వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

మున్సిపల్ ఎన్నికలకు ఇంకా రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో కరీంనగర్ రాజకీయ సమీకరణాలు మరింత ఆసక్తికరంగా మారాయి. ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రరూపం దాల్చగా, ఓటర్లు ఎవరికి పట్టం కడతారో అన్న ఉత్కంఠ నెలకొంది. నగర రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికలపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

Printed by Published by : Kotha Laxman on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, Editor: Kotha Laxman.